కామెడీకథ

# కామేశం విందు

''ఊ..త్వరగా కానీయ్ సుందరూ- ఇప్పటికే చా॰ ॰ లేటయింది. అవ॰ల కామేశంగాడు కళ్ళు కాయలు కాచేట్లు ॰దురు చూస్తుంటా ॰డు'' వందోసారి వాచీ చూసు కుంటూ అన్నా॰ ॰ వెంకట్రావు.

''ఇదుగో..వస్తున్నా కాటుక పెట్టుకుం॰ ॰న్నా. అయినా ఏం ఫ్రెండండీ మీ కామేశం? హాయిగా గృ॰ హప్రవేశానికి పిలిస్తే అ॰యిపోయేదానికి అప్పుడు పిలవకుండా ఇప్పుడు పిలిచాడు భో॰ ॰నానికి'' కాటుక దిద్దు॰కుంటూ అన్నది సుందు.

''అబ్బా! వాడు చేసిం॰ గృహప్రవేశం కాదే. నిజానికి గృహప్రవేశం అన ॰. వందల ఫ్లాట్లలో ఒక ఫ్లాట్. అందరికంటే చివ ॰ వీడే చేరాడు. గృహ ప్రవేశం అంటూ ఆర్భాటం ॰స్తే వారందరినీ భోజ నాలకు పిలవాలి. అందుక॰ అలాంటివి పెట్టకో కుండా ఇలా ప్రతి ఆదివా॰ ॰ఘా ఒక్కో ఫ్రెండు కుటుంబాన్ని భోజనానికి పి॰ ॰స్తున్నాడు పాపం.''

''ఇలా వారాలు చేస్తే ఎన్ని సంవత్సరాలక య్యేను ఈ ఫ్రెండ్సంద రినీ కవర్ చెయ్యడం? ఒకేసారి నాలుగైదు ఫ్యామిలీలను పిలవచ్చు గదా.''

''పిలవచ్చు. కానీ వా॰ తీసుకున్నది అగ్గిపె ట్టెంత ఫ్లాట్. ఆమధ్య అ॰ ॰ల సిండికేట్ వాళ్ళు ఊరి చివర్న ఒకచోట ఏడ ॰దల ఫ్లాట్లు కట్టారు కదా! చిన్న చిన్న గదులు. ॰ఎనిమిది బై ఎనిమిది హాలు. ఆరు బై ఆరు బెడ్ ॰రూమ్. మంచం వేస్తే మనిషి వాకిట్లోంచి నేరుగా ॰మంచం మీదే కాలుపె ట్టాలి. మూడు బై ఆరు వ॰ ॰గది. మనిషి వెనక్కు తిరగడానికి వీలుండదు. ॰ ॰నా డబ్బా అందుకో వాలంటే చేయి పైకెత్తి అట॰ ॰మీదినుంచి తీసుకోవా ల్సిందే తప్ప చెయ్యి పక్క॰ ॰ జాపడానికి వీలుం డదు. ఇక రెండు బై రె॰ ॰ఘ బాత్‌రూమ్ కమ్ లెట్రిన్. లోపలకు వెళ్ళిన ॰నిషి వెళ్ళిన దిక్కునే కూర్చుని అక్కడే స్నానం ॰ ॰య్యాలి. మగ్గు కోసం వంగడానికి వీలుండదు. ॰ ॰నాన్న లాంటివాడైతే అసలు ఆ బాత్‌రూమ్‌లో ॰ ॰ట్టడు..''.

''మీ నాన్నైతే మహా ॰ట్టినట్లు. అస్తమానం మావాళ్ళను ఆడిపోసుక ॰వడం మీకు అలవా టైందీ'' కోపంగా అన్నది ॰ ॰ందరి.

సుందరిని అలా ఆటప॰ ॰ంచడం వెంకట్రావుకు మహా చెడ్డ సరదా. ఊరికే ॰డికిస్తుంటాడు.

''ఓకే ఓకే..ఇక తెము॰ . గంటన్నరైంది అద్దం ముందు కూర్చుని. నా ద్దేశ్యంలో సిజేరియన్ చెయ్యవలసిన స్త్రీముంద అద్దం పెడితే మత్తు ఇవ్వకపోయినా నోరెత్తద నిముషం నిముషం అంటూ తొంభై నిముషాలై ॰ ॰పి'' విసుగ్గా అన్నాడు.

సుందరి లేచింది.

''చూడండి. ఎలా ఉన్నాను?'' అడిగింది.

''ఆహా! బ్రహ్మాండంగా. వాణిశ్రీకి ఎక్కువ జ॰మునకు తక్కువ అన్నట్లున్నావు. పద పద..''

''అడ్రసు కరెక్టుగా ఉంచుకున్నారా?''

''ఏమోయ్..మా కామేశంగాడి గురించి ఏమ ॰కున్నావు. వాడు సామాన్యుడు కాదు. పెద్ద రచ ॰ిత. వంద కథలు పైన రాశాడు. కామేశం అంటే క॰క్కైనా చెబుతుంది.''

''ఎందుకైనా మంచిది. మనం వెళ్ళేసరికి కాంపౌండ్ గేటు దగ్గరుండమని ఫోన్ చేసి చెప్పండి. లేకపోతే ఈ వందల ఫ్లాట్లలో వెతుక్కో ॰క చావాలి.''

''అబ్బా. వాడిదగ్గర ఫోను లేదోయ్. అబలా అపార్ట్‌మెంట్స్‌లో కామేశం చాలా ఫేమస్. ఎవర్నడి ॰నా చెబుతారని వాడు లక్షసార్లు చెప్పాడు. ఇక ॰వ్వు కదులు'' చిన్నగా గొంతు స్థాయి ॰ంచాడు.

ఇద్దరూ బయలుదేరారు స్కూటర్ మీద. ॰గర శివార్లలో కొంచెం రద్దీగా ఉండే ప్రాంతంలో ॰తిబల సిండికేట్‌వారు ఐదు బ్లాకుల్లో ఒక్కో ॰కులో ఎనభై ఫ్లాట్స్ చొప్పున కట్టి మిడిల్ క్లాస్ ॰రికి ఇన్‌స్టాల్‌మెంట్స్ మీద అమ్మారు. పెద్ద ॰రీదు పెట్టలేని బడుగు వర్గాలకు హాట్‌కేక్స్‌లా ॰ంటగట్టేశారు.

వారిలో కామేశం ఒకడు.

పది గంటలకు అపార్ట్‌మెంట్స్‌కు చేరారు. ॰ాడగానే అది ఒక మహాసముద్రం అని అర్థ ॰ంది దంపతులకు.

''మీ ఫ్రెండు ఏ బ్లాక్‌లో ఉంటాడు'' అడి ॰ంది సుందరి.

''అబల బ్లాక్‌లో. అదుగో..ఆ మొదటి బ్లాకే అది.''

సెల్లార్‌లో లూనా తుడుచుకుంటున్న ఒక॰ ॰ దగ్గరకు వెళ్ళాడు వెంకట్రావు.

''మేడమ్. కామేశంగారిది ఏ ఫ్లాటు?'' అడి గాడు.

''ఏ కామేశంగారండీ?'' విచిత్రంగా చూసి అడిగిందామె.

''కామేశంగారు తెలియదా? కథలు రాస్తుం టాడు.''

''ఓ..ఆయనా..కొత్త కొత్త కథలు చెబుతుం టాడు. సన్నగా పొడుగ్గా ఉంటాడు. నెత్తిమీద పల్చని జుట్టుంటుంది.''

''పల్చగా ఉంటుందో అరణ్యంలా ఉంటుందో నెత్తిమీద ఉన్నదాన్నే జుట్టు అంటారు. ఇంతకూ వాడి ఫ్లాటు తెలుసా తల్లీ?''

''ఆహా! ఆయన తెలియనిదెవరికి? ఐదో ఫ్లోర్లో ఐదు వందల ఆరు నెంబర్లో ఉంటాడు.''

''థాంక్స్..'' కదిలాడు వెంకట్రావు.

''చూశావా నా ఫ్రెండు గొప్పదనం. వాడు చాలా ఫేమస్. ఎంతైనా రచయిత కదా'' అన్నాడు.

''మంచిదే. లిఫ్టుందేమో అడగండి. లేకపోతే చాలా మెట్లు ఎక్కాలి'' అన్నది సుందరి.

''ఔనౌను. మేడమ్ ఈ అపార్ట్‌మెంట్స్‌కి లిఫ్టుందా?'' అడిగాడు వెంకట్రావు ఆ యువతిని.

''లిఫ్టు ప్రొవిజన్ ఉందికానీ లిఫ్టు ఇంకా పెట్ట లేదు.''

''మరయితే పెద్దవారు, వృద్ధులు, రోగులు అన్నన్ని మెట్లు ఎక్కాలంటే కష్టం కదా..''

''దిగాలన్నా కష్టమే. కాంట్రాక్టర్ చాలా మంచి వాడు. ప్రస్తుతానికి లిఫ్టు లేకపోయినా లిఫ్టు ప్రొవిజ న్‌లో ఐదో అంతస్తు నుండి క్రిందివరకు చేంతాళ్ళు కట్టారు. పైన ఇద్దరు మనుషుల్ని పెట్టాడు. మీరు బాక్సులోకి వెళ్ళి నడుముకు తాడుకట్టుకుని పెద్దగా అరిస్తే వాళ్ళు మిమ్మల్ని పైకి లాగుతారు.''

''అంటే బావిలోంచి బొక్కెనను చేదినట్లా?''

''కరెక్ట్. కానీ జాగ్రత్తగానే లాగుతారు. ఈమాత్రం ఏర్పాటు ఎవరు చేస్తున్నారీ రోజుల్లో?'' అన్నది యువతి.

''అబ్బే..వద్దులెండి. మనం మెట్లమీదుగానే వెళ్దాం'' అన్నది సుందరి.

రెండు ఫ్లోర్లు ఎక్కేసరికి ఆయాసం వచ్చింది. మెట్టు మీద సగం పాదం మాత్రమే పడుతున్నది.

''ఇంకొంచెం వెడల్పుగా కట్టిస్తే వీడి సొమ్మేం పోయేదో?'' మోకాళ్ళు పట్టుకుంటూ అన్నది.

''పోయేది వాడి సొమ్ము కాక మన సొమ్మా?

ఈ బిల్డర్లంతా ఇంతే. .'' అన్నాడు వెంకట్రావు.

ఐదో ఫ్లోర్ చేరేసరికి చుక్కలు కనపడ్డాయి.

ఐదొందల ఆరు ఫ్లాట్ వద్ద కె.కామేశం అన్న నేమ్‌ప్లేట్ కనిపించగానే ఊపిరి పీల్చుకున్నాడు వెంకట్రావు. తలుపు ఓరగా తీసి ఉంది.

''హమ్మయ్య.. మొత్తానికి చేరాం. లోపల్నుంచి ఘుమఘుమలు అదిరిపోతున్నాయి. మనకోసం పెళ్ళాన్ని చాలా కష్టపెడుతున్నాడు



పాపం!''

నవ్వుతూ అన్నాడు వెంకట్రావు.

కాలింగ్ బెల్ నొక్కాడు. మోగలేదు.

''ఒరేయ్ కామేశం. కామిగాడా..ఒరే కామాయ్. ఒరే వెధవా..'' తలుపు తడుతూ పిలిచాడు.

''వాణ్ణి ఇలాగే తిట్టడం నాకలవాటు. బాల్య స్నేహితుడు కదా..చిన్నప్పుడు అరే అంట్ల వెధవ న్నర వెధవా అంటుండేవాడిని'' నవ్వుతూ అన్నాడు సుందరిని చూసి.

సుందరి నవ్వింది.

''హు..ఎంతకూ బయటకు రాడేం? ఒరే అడ్డ గాడిదా రారా'' సుందరి వైపు నవ్వుతూ చూస్తూ అరిచాడు వెంకట్రావు.

తలుపు తెరుచుకుంది. భయంకరమైన మీసాలు, రక్తాన్ని నింపారా అన్నట్లున్న కళ్ళు. మెలిదిరిగిన కండలతో సాక్షాత్తూ జాంబవంతుడు ఎదుట నిలుచున్నాడా అన్నట్లున్న ఒక వ్యక్తి వచ్చాడు.

''ఎవడ్రా నువ్వు..మంచీ మర్యాదా లేకుండా నోటికొచ్చినట్లు పేలుతున్నావ్? డొక్క చించుతాను. ఎముకలు ఏరేస్తాను. పేగులు తీసి మెడలో వేసుకుంటాను. చర్మం వలుస్తాను'' వేమూరి గగ్గయ్య స్థాయిలో అరిచాడు.

గజగజ వణికిపోయారు దంపతులు. మాట పెగల లేదు వెంకట్రావుకు.

''క..క..క..కామేశం..లె..లె..లె..లేరా? మీరెవరండీ..?'' అడిగాడు.

''డొక్క చించి డోలు కడతాను. నా యింటికి వచ్చి నేను లేనా అని అడుగుతావా..?'' కోపంగా అరిచాడతను.

''మీరు..మీరు కుందనపు కామేశం కాదా?''

''కుందనపా నీ బొందా..కలకండ కామేశంగారిల్లిది. అంటే నాది. గెటవుట్..'' విసురుగా తలుపు వేసుకున్నాడతను.

ఐదు నిముషాల వరకూ గుండెదడ తగ్గలేదిద్దరికీ.

''అమ్మయ్య. ఎంత ప్రమాదం తప్పింది! మనిద్దరి డొక్కలు ఏనాడో పుణ్యం చేసుకున్నాయి. అయినా ముందూ వెనకా చూడకుండా అలా వెధవా, గాడిదా అని పిలవడమేనా? అతనెవరో మంచివాడు కాబట్టి ప్రాణాలతో బయ

ఇలపావులూరి మురళీమోహనరావు

టపడ్డాం. అసలు మీ ఫ్రెండు ఫ్లాట్ ఇదేనా అని?'' అన్నది సుందరి.

''మా అపార్ట్‌మెంట్స్‌లోకి వచ్చి నా పేరడిగితే ఎవరైనా చెబుతారని అన్నాడు పైగా రచయిత కూడా..'' సణిగాడు వెంకట్రావు.

గ్రౌండ్ ఫ్లోరు కొచ్చారు. వీళ్ళకు నెంబరు చెప్పిన యువతి బయటకెళ్ళబోతున్నది.

''ఏమండీ..కథలు చెప్పే కామేశం తెలుసన్నారు. తీరా వెళ్తే అతను కాదు..'' నిష్ఠూరంగా అన్నాడు వెంకట్రావు.

''నో ఛాన్స్. అతను రోజూ ఆఫీసు నుండి ఇంటికి లేటుగా వచ్చి, లేటుకు కారణంగా చెప్పిన కథ చెప్పకుండా చెబుతాడని, మునిమాణిక్యం, శ్రీపాద, చాసో గనుక ఆయన పురస్కారం చేసుంటే కనీసం పదివేల కథలు వ్రాసుండేవారని వాళ్ళావిడ రోజూ చెబుతుంటుందే!'' ఆశ్చర్యంగా అన్నదా యువతి.

''హయ్యో..నా కామేశం ఇలాంటి కట్టుకథలు చెప్పేవాడు కాదండీ..అచ్చమైన తెలుగు కథలు అన్నిరకాల పత్రికల్లో రాసే కామేశం..'' తలబాదుకుంటూ చెప్పాడు వెంకట్రావు.

''సారీ అండీ. ఆయనెవరో నాకు తెలియదు. ఇది 'అబల' బ్లాక్. పక్కనే 'సబల' బ్లాకుంది. అక్కడడగండి'' తుర్రుమందా యువతి.

''అందుకే నేను అడ్రసు సరిగ్గా కనుక్కోమన్నాను'' కోపంగా అన్నది.

''నెంబరు ఐదొందల ఆరే. ఇక్కడ ఇన్నిరకాల పేర్లున్నాయని నాక్కు మాత్రం ఏం తెలుసు? ఏదో రచయిత వెధవ కదా– నలుగురి నోళ్ళలో నానుతుంటాడనుకున్నాను. సబలలో ట్రైచేద్దాం పద'' అన్నాడు.

సెల్లార్లో కూర్చున్న ఒక వృద్ధురాలిని పలకరించాడు.

''మామ్మా..ఐదొందల ఆరులో కామేశం ఉంటాడా?'' అడిగాడు.

''ఎవర్నాయనా ఆ కామేశం?'' అడిగింది వృద్ధురాలు.

''వాడొక మంచి రైటర్. కుందనపు కామేశం అంటారు. 'కుంకా' అనే కలం పేరుతో రాస్తుంటాడు''

''కుంకో.. వెధవో..ఏదో ఆంతస్తులో అయితే ఒక రైటరున్నాడు. చాలా మంచివాడు'' అన్నది వృద్ధురాలు.

''హమ్మయ్య. అయితే వాడే పెద్దవాళ్ళు కదా! ఎప్పుడూ ఏవోక పత్రికలు చదువుతుంటారు. అటువంటి వాళ్ళకు తెలుస్తుంది'' సుందరితో అన్నాడు.

''బామ్మగారూ..ఈ బ్లాకులో లిఫ్టుందా?'' అడిగింది సుందరి.

''లిఫ్టుంది తల్లీ. కానీ కరెంటు లేదు. ఇది కరెంటు కోత టైమ్. మరో మూడుగంటలదాకా రాదు'' చల్లగా చెప్పింది వృద్ధురాలు.

గుండెలు జారిపోయాయి ఇద్దరికీ.

టైం పదిన్నరయింది. సుందరి వైపు చూశాడు వెంకట్రావు.

''ఊ..కానివ్వండి. తప్పేదేముంది?'' నవ్వు ముఖంతో అన్నది సుందరి.

ఇద్దరూ మోకాళ్ళు పట్టుకుంటూ ముక్కుతూ మూలుగుతూ ఐదొందల ఆరుకు చేరారు.

'కె.కామేశ్వర్రావు. రైటర్' అన్న నేమ్‌ప్లేట్ కనిపించింది.

''హమ్మ. మన శ్రమ ఫలించింది. ఒరే..'' అంటుండగా వెంకట్రావు నోరు మూసింది సుందరి.

''ఇందాకొకసారి చావు తప్పి కన్ను లొట్టపోయినా మీకు బుద్ధిరాలేదూ? ఈయనైనా మీ ఫ్రెండో కాదో? మర్యాదగా పిలవండి'' హెచ్చరించింది సుందరి.

నవ్వాడు వెంకట్రావు.

'రైటర్' అని సువర్ణాక్షరాలతో రాసి ఉంటే ఇంకా సందేహిస్తావేం? సరే..నీ మాటే విందాం కాసేపు.'' అని తలుపు కొట్టాడు. ఒక నడివయస్కుడు తలుపు తీశాడు.

''కామేశం ఉన్నాడాండీ?'' అడిగాడు వెంకట్రావు.

వెంకట్రావును ఎగాదిగా చూశాడతను.

''ఎవరండీ మీరు?'' అడిగాడు.

''వాడు నా ఫ్రెండు. ఈవిడ నా భార్య'' అన్నాడు వెంకట్రావు.

''మిమ్మల్ని నేనెన్నడూ చూడలేదే?''

''నేనూ మిమ్మల్ని ఎన్నడూ చూడలేదు. కామేశానికి మీరేమౌతారు?''

''ఎత్తి కుదేస్తే రెండు చెక్కలౌతాను. కామేశానికి నేనెదో కావడమేంటి? నేనే కామేశాన్ని'' అన్నాడతను కోపంగా.

''మీరు కామేశమా? మరి కథలు రాసే కామేశం..కుందనపు కామేశం..అంటే కుంకా.

''ఏమండోయ్. మాటలు మర్యాదగా రానివ్వండి. నేనే కామేశాన్ని అంటుంటే మళ్ళీ కుందన..కుంక..అంటారేంటి? నాకు ఆవేశం వచ్చిందంటే మంచివాడిని కాదు..''

''మరి రైటర్ అని... మీరూ కథలు రాస్తుంటారా?''

''ఆ..అలాంటివే..కంప్లెయింట్లనబడే కాకమ్మ కథలను రాస్తుంటాను. పోలీసు స్టేషన్లో..''

''మై గుడ్‌నెస్. మీరు ఆ రైటరా? అయామ్ సారీ..'' ఆముదం తాగిన ముఖం పెట్టి అన్నాడు వెంకట్రావ్.

''ఆల్‌రైట్'' తలుపేసుకున్నాడతను.

వెంకట్రావు వంక కొరకొరా చూసింది సుందరి. త్రేతాయుగంలో అయితే వెంకట్రావు ఆ చూపులకు నిలువునా బూడిదయ్యేవాడే.

ఉసూరుమంటూ క్రిందికి దిగి వచ్చేసరికి పేగులు ఉండలు చుట్టుకుపోయాయి ఇద్దరికీ.

''హమ్మ..హబ్బ..టైం పన్నెండయింది. మన టైం బాగాలేదు. ఇక నావల్ల కాదు. పేగులు మాడుతున్నాయి'' మూలగసాగింది సుందరి.

ఎవరో ఒకాయన సైకిల్ నాపుతుంటే పిలిచాడు వెంకట్రావు.


''సార్..కామేశం అనే రచయిత ఒకాయనుండాలి. ఫ్లాట్ నెంబరు ఐదొందల ఆరు. ఆయన ఏ బ్లాకులో ఉంటాడో చెప్పగలరా?'' ఓపిక తెచ్చుకుని అడిగాడు.

''పక్కనే సుబల బ్లాకులో కామేశం అనే ఒకాయన ఉన్నాడు. ఆయన రచయితో కవో తెలియదు. ఈ రచయితలను కవులను చూస్తే నాకు చచ్చేంత భయం. వాళ్ళ జోలికి పోను'' అన్నాడాయన.

''థాంక్సండీ..ఆ బ్లాకులో కరెంటుందాండీ?'' అడిగాడు వెంకట్రావు.

''ఎంత నగర శివార్లలో ఉన్నా మరీ కరెంటు కూడా లేని ప్రాంతాల్లో ఉండేంత ఆదిమానవులం కాదండీ మేము. మాకూ కరెంటు, టీవీలు, మిక్సీలు లాంటివి తెలుసు. మేము ఇళ్ళలో ప్రమిదల్లో మంచినూనె పోసి గుడ్డవత్తులు వెలిగించి ఆ కాంతి లోనే బతికే అనాగరికులం కాము. కరెంటు దీపాలు, ట్యూబ్‌లైట్లు అన్నీ మాకు తెలుసు. డబ్బుల్లేక ఈ అగ్గిపెట్టెల్లో ఉంటున్నాం కానీ మీబోటివారి చేత ఎగతాళి చేయించుకోవడానికి కాదు'' సీరియస్‌గా అన్నాడతను.

''అయ్యయ్యో..మీరు నా మాటలను అపార్థం చేసుకున్నారు. కరెంటుందా అంటే నా ఉద్దేశ్యం కరెంటును



మీరు చూడలేదని కాదు. పక్క బ్లాకులో లిఫ్టుంది కానీ కరెంటు లేదు. చచ్చేట్లు ఐదంతస్తులు మెట్ల గుండా ఎక్కి దిగవలసి వచ్చింది. అందుకని ఈ బ్లాకులో కరెంటుందా అని అడిగాను'' సంజాయిషీ ఇచ్చాడు వెంకట్రావు.

అతని కోపం తగ్గినట్లు లేదు. ''కరెంటుంది. కానీ లిఫ్టు చెడిపోయింది'' అన్నాడు.

ఇద్దరికీ కడుపు నకనకలాడుతున్నది. కామేశాన్ని తిట్టుకోసాగారు.

''ఇక ఇంటికి వెళ్దాం పదండి. కడుపు మాడుతున్నది'' అన్నది సుంద.

''పాపం వాడు బాధపడతాడోయ్...ఏదో ఐదొందల ఆరు అని గుర్తుపెట్టుకున్నాను కానీ ఇక్కడ ఇన్నిరకాల బ్లాకులు, ప్రతి బ్లాకుకో పని మాలిన కామేశం ఉంటాడనుకోలేదు'' మెట్లు ఎక్కుతూ అన్నాడు వెంకట్రావు

కాలు ఎత్తి కాలు పెట్టటం చాలా కష్టంగా ఉంది. తొడలు మెలిబెడుతున్న బాధ! నడుములు గోల్కొండ శిథిలాల్లా ఎపుడు విరిగిపోతాయో అన్నట్లున్నాయి. అమ్మో..అబ్బ..అని మూలుగుతూ పైకి చేరారు. ఐదొందల ఆరు ముందు కె.కామేశం, రచయిత అని బోర్డు కనిపించింది.

యురేకా అని అరిచాడు వెంకట్రావు.

''కామేశం..కామేశం'' తలుపు కొడుతూ పిలిచాడు.

ఒక యువకుడు తలుపు తీశాడు.

''బాబూ..కామేశం ఉన్నాడా?'' అడిగాడు వెంకట్రావు.

''నేనే కామేశాన్ని'' అన్నాడతను.

''మరి రచయిత కామేశం?'' గుండె జారిపోయింది వెంకట్రావుకు.

''నేనూ రచయితనేనండీ. ఇప్పటికి ఓ రెండొందల కథలు, నాలుగొందల కవితలు రాశాను. నా స్థాయికి రాలేక పత్రికలవారు తిప్పి పంపుతుంటారు. జన్మలో ఒక్క జోకైనా ప్రచురితమైతే చూడాలని నా కోరిక. లోనికి రండి. నాలుగు కవితలు మీ కడుపులు నిండేలా వినిపిస్తాను'' ఉత్సాహంగా అన్నాడతను.

ఒక్కసారిగా నీరసం ఆవహించింది ఇద్దరికీ.

''బాబూ..ఇప్పుడు మా కడుపులు నిండటానికి కావలసింది కవితలు కావు. ఇంత గడ్డి గాదం. లోపలకెళ్ళి నాలుగు కవితలు రాస్కో నాయనా..'' నరాలు ఉబ్బుతుండగా అన్నాడు వెంకట్రావు.

''వాయెన్యా..వావెన్మా..ఇక నావల్ల కాదు. అమ్మమ్మమ్మ. ఎన్ని మెట్లు. ఎక్కేమెట్లు..దిగేమెట్లు! ఏ జన్మలోనో చేసిన పాపానికి ఈ జన్మలో శిక్ష విధించినట్లుంది. ఈ మెట్లు ఎక్కడం తిరుపతిలో ఆరంభిస్తే ఈ పాటికి తిరుమల చేరేవాళ్ళం'' ఏడుపు లంకించుకుంది సుందరి.

వెంకట్రావుకు కూడా కాళ్ళు పడిపోయాయి. కళ్ళనిండా నీరు కమ్మింది. టక్ చేసిన షర్టు జారిపోయింది. ఇద్దరి ముఖాలూ వాడిపోయి మరో క్షణంలో రాలిపోయే పువ్వుల్లా అయిపోయాయి.

టైం రెండయింది. ఫ్రెండింట్లో బాగా తినచ్చు కదా అని టిఫిన్ కూడా చెయ్యకుండా వచ్చారు.

ఐదంతస్తులూ దిగేసరికి స్పృహ తప్పినంత పనైంది.

అక్కడో వాచ్‌మెన్ కనిపించేడు.

''బాబూ..ఇక్కడెక్కడైనా కుందనపు కామేశం అనేవాడెవడైనా చచ్చాడా?'' అతి నీరసంగా అడిగాడు వెంకట్రావు.

''నిన్నగానీ ఇవాళగానీ ఇక్కడెవరూ చావలేదు సార్'' చెప్పాడతను.

''అబ్బా. చచ్చాడంటే నిజంగా చావడం కాదయ్యా బాబూ. ఉన్నాడా అని..'' మూలుగుతూ అన్నది సుందరి.

''అలాగా..పక్కనే తబలా బ్లాకులో ఒకాయనున్నాడండీ..''

''మైగాడ్. అబల, సబల, సుబల, తబల..గాడ్..బల అన్నది గుర్తుంది కానీ- ఇన్నిరకాల బలాలున్నాయని తెలియక బుద్ధితక్కువై వచ్చాం బాబూ..'' ఏడ్చాడు వెంకట్రావు.

మళ్ళీ తబలా మెట్లెక్కడం ఆరంభించారు. మెట్టు మెట్టుకు గోవిందా గోవిందా అనసాగారు కనీసం పుణ్యమైనా వస్తుందని.

నాలుగో అంతస్తు చేరేసరికి సాయంత్రం నాలుగు గంటలైంది. అప్పటికే ఇద్దరికీ కళ్ళు తిరిగి స్పృహ తప్పారు.

ఎంతసేపు గడిచిందో తెలియదు. ముక్కుపుటాలకు ఏదో వాసన తగలగానే స్పృహ వచ్చింది. బలవంతంగా కళ్ళు తెరుచుకుని చూశారు. ఇద్దరి ముఖాల వద్దా రెండు సత్తుప్లేట్లలో అన్నం, పప్పు, కూర ఉన్నాయి. తల పైకెత్తాడు కొద్దిగా.

ఎర్రని పట్టుపంచె కట్టుకుని, పచ్చని శరీరంతో, మెడనిండా రుద్రాక్షలతో, చేతులకు, ఛాతీమీద, నుదుటిమీద దట్టమైన విభూది రేఖలతో, గోల్డ్ ఫ్రేమ్ కళ్ళద్దాలు ధరించి, రాగిచెంబు వంటి తలతో ఒకాయన నవ్వుతూ నిలుచున్నాడు.

''ఈరోజు చాలా మంచిరోజు నాయనా. ఈ సంధ్యవేళ ఇద్దరు ముష్టివాళ్ళకు ఇంత అన్నం పెడితే పుణ్యమని శివపురాణం ఘోషిస్తున్నది. సమయానికి వచ్చారు. ఆరగించండి నాయనలారా..'' అన్నాడు.

తమను ముష్టివాళ్ళుగా భావించాడని దంపతులకు అర్థమై కడుపులో దేవినట్లయింది.

''మేము ముష్టివాళ్ళం కాదు సార్'' ఏడుస్తూ అన్నారిద్దరూ.

చిద్విలాసంగా నవ్వాడాయన.

''కాదంటే అవుతుందా నాయనా. మీ ముఖాలు చూస్తేనే తెలుస్తున్నది. ఈ లోకంలో ముష్టివారు కానిదెవరు నాయనా? సాక్షాత్తూ ఆ ఆదిశంకరుడు ముష్టివాడే. దేవుడు కాబట్టి అందంగా బిక్షువు అన్నారు. విష్ణువు వామనావతారంలో బలిచక్రవర్తిని మూడు వరాలు ముష్టి అడిగాడు. ఇంద్రుడు కర్ణుని కవచకుండలాలు ముష్టి అడిగాడు. రాజకీయ నాయకులు ఓట్ల ముష్టి అడుగుతారు. తరచి చూస్తే ముల్లోకాల్లో అందరూ ముష్టివారే నాయనా'' అన్నాడు.

మరేమీ ఆలోచించకుండా అన్నాన్ని గబగబ తినేశారు దంపతులు. ప్రాణాలు లేచొచ్చాయి.

''ముష్టివాడు తృప్తిగా తిన్నప్పుడే దాతకు ఫలితం దక్కుతుంది. తినండి బాబూ..'' అంటున్నాడు ఆయన.

టైం ఏడయిందని తెలిసింది.

''సార్..ఇక్కడ కుందనపు కామేశం అని..''

''వాడా.. రచయిత..కుంకా అంటారు.. వాడేనా?''

''అవును సార్..''

''ఎందుకు నాయనా?''

''వాడిని చెప్పు తెగిందాకా కొట్టాలి. ఎక్కడుంటాడు?''

''పక్కన కబలా బ్లాక్‌లో ఉంటాడనుకుంటాను. వెళ్ళండి''

''వద్దు సార్. ఇక జన్మలో మెట్లు ఎక్కం. దిగే ఓపిక లేదు. ఇంత పుణ్యం చేసుకున్నారు. మమ్మల్నిద్దరినీ ఇక్కడి నుంచి ఎత్తి కింద పడెయ్యండి. మీకు మరింత పుణ్యం వస్తుంది'' దణ్ణం పెట్టారు దంపతులు.

